శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## నరసింహస్వామికి వేడుకగా తిరుప్పావడ సేవ



**నెల్లూరురూరల్, అక్టోబరు26 ప్రభాతవార్త** నెల్లూరురూరల్ మండలం నరసింహకొండపై వేంచేసి ఉన్న ఆదిలక్ష్మీదేవి సమేత శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం శ్రీవారి జన మ్రనక్షత్రాన్ని పుస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో మూలవర్లకు పంచామృతాభిషేకం అనంతరం తిరుప్పావడ సేవ జరిపారు. ఆలయ చైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ముఖ్యకార్యనిర్వహణాధికారి గిరిక్రిష్ణ తదితర ధర్మకర్తలు పూజా కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## నెల్లూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ నియామకం

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 26 ప్రభాతవార్త** నెల్లూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ (ఏఎంసీ) నియామకం జరుపుతూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి గౌరవాధ్యక్షుడుగా వుండే ఈ కమిటీ చైర్మన్‌గా కూకటి హరిబాబు నియమితులయ్యారు. మొత్తం 20 మందికి ఏఎంసీ ఏర్పాటు కావడం గమనార్హం. కమిటీ సభ్యులుగా గుండాల మధుసూధన్‌రెడ్డి, రాపూరు చంద్ర శేఖర్, చింతా వెంకటరమణయ్య, తగరపు మాదవి, మనుబోలు శ్రీధర్‌రెడ్డి, తిరుమల శెట్టి సురేష్, దాసరి అన్నపూర్ణ, రామలింగారెడ్డి శిరీష, గుద్దాటి శిరీష, నాగేశ్వరరావు, పద్మావతి, మంచికంటి శ్రీనివాసులు,నవిత,ప్రసన్న నియమితులయ్యారు. కలివెలపాడు పిఏసీఎస్ చైర్మన్, జిల్లా అగ్రికల్చర్ ట్రేడ్-మార్కెటింగ్ ఆఫీసర్, అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరక్టర్, నెల్లూరు కార్పోరేషన్ మేయర్ ఈ కమిటీలో సభ్యులుగా వుంటారు.

# నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యం

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 26 ప్రభాతవార్త** ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందిచడమే ప్రభుత్వ లక్ష్యమని..ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర విద్యుత్‌రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణకు శ్రీకారం చుడుతున్నారని రాష్ట్ర విద్యుత్, అటవీశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో బుధవారం ముత్తుకూరు మండలంలోని నేలటూరు ఏపిజెన్‌కో ధర్మల్‌పవర్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్, పైలాన్, బహిరంగసభావేదికలను ఆయన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, సీఎం ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, ఏపిజెన్‌కో ఎండీ శ్రీధర్, జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబులతో కలిసి పరిశీలించారు. అనంతరం పెద్దిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ధర్మల్‌పవర్‌స్టేషన్ మూడవయూనిట్‌కు స్వర్గీయ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేయగా నేడు ఆయన తనయుడైన వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రారంభిస్తుండడం శుభపరిణామమన్నారు. రాష్ట్రంలో అన్నదాతలకు పగటిపూట 9 గంటలపాటు విద్యుత్



అందిస్తున్నామన్న మంత్రి విద్యుత్‌రంగంలో తమ ప్రభుత్వం చేపడుతున్న అనేక ప్రాజెక్ట్‌ల వల్ల ఖర్చుతో మనకు అవసరమైన విద్యుత్‌ను మనమే ఉత్పత్తి చేసుకొనే అవకాశం కలుగుతోందన్నారు. గురువారం ఏపిజెన్‌కో మూడవయూనిట్‌ను..వచ్చే ఫిబ్రవరిలో విజయవాడ వద్దగల నార్ల తాతారావు ధర్మల్‌పవర్‌స్టేషన్‌లో ఏడవ యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని..ఈ రెండు యూనిట్ల ఏర్పాటుతో రాష్ట్రంలో విద్యుత్ కొరత పూర్తిగా తగ్గిపోయి ప్రజలకు నిరంతరం విద్యుత్ అందించే వీలు కలుగుతుందన్నారు. కాగా ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నుడా వైస్‌చైర్మన్ బాపిరెడ్డి, ఏపిజెన్‌కో డైరక్టర్ చంద్రశేఖర్‌రాజు, చీఫ్ ఇంజనీర్ నాగరాజు, నెల్లూరు ఆర్‌డిఓ మలోలాతోపాటు పలువురు జిల్లాస్థాయి అధికారులు, జెన్‌కో ఇంజనీర్లు పాల్గొన్నారు.

# నెరవేరనున్న ముత్తుకూరు మండల ప్రజల కల

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 26 ప్రభాతవార్త** పదిహేనేళ్ళుగా ముత్తుకూరు మండల ప్రజలు ఎదురుచూస్తున్న కల నెరవేరనుందని..మత్స్యకారేత ప్యాకేజ్ కింద 1,61,128 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 36 కోట్ల రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి గురువారం జమ చేయనున్నారని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ముత్తుకూరు మండలం నేలటూరులో ముఖ్యమంత్రి పర్యటనా ఏర్పాట్లను బుధవారం సాయంత్రం రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా కాకాణి మీడియాతో మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా నాన్ ఫిషర్‌మాన్ ప్యాకేజీ జమ చేయడం, ఫిషింగ్ జెట్టి నిర్మాణానికి శంకుస్థాపన వంటి కార్యక్రమాలను వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి తప్ప మరొకరు చేయలేరన్నారు. దివంగత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసిన ఏపిజెన్‌కో మూడవయూనిట్‌ను ఆయన తనయుడు ప్రారంభిస్తుండడం..విద్యుత్ వెలుగులను జాతికి అంకితం చేస్తుండడం శుభపరిణామంగా పేర్కొన్న మంత్రి ఈ ప్రాజెక్ట్ వల్ల గృహ, పరిశ్రమ, వ్యవసాయరంగాలకు నాణ్యమైన విద్యుత్ నిరంతరాయంగా లభిస్తుందన్నారు. అలాగే



కృష్ణపట్నం పోర్టు ఏర్పాటుతో ఫిషింగ్‌జెట్టిని కోల్పోయిన మత్స్యకారులు తమకు ఫిషింగ్‌జెట్టిని ఏర్పాటుచేయాలని ఎప్పటినుండో అడుతున్నారని..వారి కోరిక మేరకు ముత్తుకూరు సమీపంలో రూ. 25 కోట్ల రూపాయల నిధులతో 400 పడవలు నిలిచేలా మినీ ఫిషింగ్‌హార్బర్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారన్నారు. కాగా ఈ కార్యక్రమంలో మంత్రి, ఎంపీల వెంట విద్యుత్‌శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి విజయానంద్, ఏపిజెన్‌కో ఎండీ శ్రీధర్, ట్రాన్స్‌కో విజిలెన్స్ జెఎండీ మల్లారెడ్డి, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, జిల్లా ఎస్పీ విజయారావు, నుడా వైస్‌చైర్మన్ బాపిరెడ్డి, నెల్లూరు ఆర్‌డిఓ మలోలా తదితరులున్నారు.

## అర్చక సమాజాభివృద్ధికి కృషి



**నెల్లూరురూరల్, అక్టోబరు26 ప్రభాతవార్త** అర్చక సమాజాభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. బుధవారం నగరంలోని వైకాపా రూరల్ కార్యాలయంలో రూరల్ పరిధిలోని వివిద ఆలయాల అర్చకులతో మేయర్ పోట్లూరు స్రవంతి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలతో కలసి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవంబరు ఏడున జరుగనున్న కార్తీక దీపోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. అర్చకులతో ఆత్మీయ విందు అనంతరం వారికి తాంబూల వస్త్రదాన ం చేశారు. వేద పండితులు ఈసందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డిని అభినందించారు.

# జెన్‌కోను ప్రైవేటు పరం చెయొద్దు

**నెల్లూరు అక్టోబర్ 26, ప్రభాతవార్త-వైద్యం** నేలటూరులో ఉన్న దామోదరం సంజీవయ్య కృష్ణపట్నం థర్మల్ పవర్ ప్లాంటుని ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని, దానిని ప్రైవేటు పరం చేయకూడదంటూ బుధవారం నగరంలోని ముత్తుకూరు గేటు కూడలిలో జెన్‌కో పరిరక్షణ కమిటీ వారు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వాసితుల కుటుంబాలకు ఉద్యోగం ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. కాలుష్య ప్రభావిత గ్రామాల తరలింపు జగరలేదని, ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని వారు వెల్లడించారు. ఎంతో మంచి ప్రాజెక్టును అదానికీ అంటగట్టడం సరికాదన్నారు. నిర్మాణం పూర్తయిన మూడో యూనిట్‌ను జగన్ 27న అదాని పరం చేయడం దారుణమన్నారు. దాని ప్రారంభోత్సవానికి సీఎం వస్తున్నాడని ఆ




చుట్టుపక్కల ఎలాంటి నిరసనలు చేపట్టకుండా పోలీసులను మోహరించడం జగన్ హిట్లర్ పాలనకి నిదర్శనమన్నారు. ఎన్నికలకు ముందు నోటికొచ్చిన అబద్ధాలు చెబుతూ పాదయాత్రలు చేసిన జగన్‌కి ఇప్పుడు ప్రజలకి సమాధానం చెప్పలేక పోలీసుల మధ్య ప్రారంబోత్సవానికి వస్తున్నాడన్నారు. ఎక్కడ ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందనే ఆలోచనతో జేఏసీ నాయకులను రకరకాలుగా బెదిరింపులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యానికి పూర్తిగా తూట్లుపోడిచారని విమర్శించారు. ఈ నిరంకుశ పాలనపై ప్రజలు తిరగబడతారనే భయంతోనే బ్యారికేడ్లు, ఇనుపకంచెలు, రోప్‌పార్టీలు, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు ఏర్పాటు చేసి జెన్‌కోను అదాని పరం చేసేందుకు వ్యూహాలు రచించారని దుయ్యబట్టారు. ఈ రాస్తారోకోలో టీడీపీ నగర ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి, రాష్ట్రపార్టీ కార్యదర్శి జెన్ని.రమణయ్య, చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, ఖాదర్‌బాష, సిఐటియు నాయకుడు మోహన్‌రావు, దామా.వెంకయ్య, యానాదయ్య, బొమ్మి.సురేంద్ర, కాకర్ల.తిరుమలనాయుడు, కనపర్తి.గంగాధర్, రాజాయాదవ్, కప్పిర.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అధికార ప్రతినిధిగా కృష్ణారెడ్డి ఎంపిక

**నెల్లూరు,అక్టోబరు26 ప్రభాతవార్త=విద్య** జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా కారంపూడి కృ ష్ణారె డ్డిని రాష్ట్రనాయకత్వ సూచనల మేరకు నియమిం చటం జరిగిందని పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక జనసేన పార్టీజిల్లా ప్రధానకార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతు పార్టీని బలోపేతం చేయటంలో భాగంగా నూతన నాయకత్వాన్ని ప్రో త్సహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో రాక్షసపాలన సా గుతుందని, ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే వైకాపా ప్రభుత్వం ప్రజలకు కష్టాలను బహుమతిగా ఇచ్చింద న్నారు. రాష్ట్రంలో ఎవ్వరూ ప్రశాతంగా లేరన్నారు. ప్రభుత్వవైఫల్యాలను ఎండగడుతున్న తమఅధినేత పవన్‌కళ్యాణ్‌పై వ్యక్తి గత విమర్శలు చేస్తూ వైకాపా నాయకులు కాలం వెల్లబుస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి తీరుతామని హెచ్చరించారు. నగర అధ్యక్షులు దుగ్గి




శెట్టి సుజయ్‌బాబుమాట్లాడుతు గతంలో ప్రజా రా జ్యంపార్టీ స్థాపనలో అభిమానులకు, పార్టీకి వార ధిగా పనిచేసిన కృష్ణారెడ్డి, ఏటూరి రవికుమార్‌లకు పార్టీలో పదవులు రావటం అభినందనీయమన్నారు. గతంలో లాగానే ప్రస్తుతం కూడా వీరు జనసేన కో సం పాటుపడతారనటంలలో సందేహం లేద న్నారు. మోగా అభిమానులు, జనసేన వేరు కాదని అందరూ ఒకే తాటిపైకి వచ్చిపార్టీ గెలుపుకోసం కృషిచేయ్యాలని పిలుపునిచ్చారు. కృష్ణారెడ్డి మాట్లాడుతు తనపై నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానిని ఆయన తెలిపారు. జిల్లా ప్రధానకార్యదర్శి గునుగుల కిషోర్, కార్యదర్శి ఆలియా, నాయకులు ప్రసాద్ యాదవ్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కామాక్షితాయి సన్నిధిలో ఆకాశదీపోత్సవం


**బుచ్చి ఆక్టోబర్ 26 ప్రభాతవార్త** పవిత్ర పుణ్య క్షేత్రమైన జొన్నవాడ మల్లి కార్జునస్వా మి,కామా క్షితాయి సన్నిధిలో కార్తీకమాసం సంద ర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆకాశదీపోత్స వం కార్యక్ర మాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్య నిర వ్రహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు,పాలక మండలి సభ్యులు గుమ్మ రఘురా మయ్య, ముంగరశివ కుమార్, అలయ అర్చకులు,సిబ్బంది భక్తులు పాల్గోన్నారు.



# కాన్పు చేసి..కాటన్ మరచి..

### -సీఎంసీ రూ. 15 లక్షల చెల్లించాలంటూ తీర్పు

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 26 ప్రభాతవార్త** ఓ వైద్యుడి నిర్లక్ష్యంపై బుధవారం నెల్లూరుజిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమీషన్ ప్రెసిడెంట్ జింకారెడ్డి శేఖర్ సంచలన తీర్పునిచ్చారు. ఓ రోగిపై నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొంటూ...ఈ నేపధ్యంలో బాధిత మహిళకు రూ. 15 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలంటూ రాయవేలూరులోని క్రిస్టియన్ మెడికల్‌కాలేజ్ (సీఎంసీ) యాజమాన్యాన్ని ఆదేశించారు. వివరాల్లోకి వెలితే జిల్లాలోని ఏఎస్‌పేటకు చెందిన ఫాతీమ్ భార్య షేక్ రసీలభాను కాన్పుకోసం సీఎంసీలో అడ్మిట్ అయింది. ఆడబిడ్డను ప్రసవించిన రసీలను 2015 డిసెంబరు 3న హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేశారు. అయితే ఇంటికి వెళ్లిన తర్వాత ఆమెకు కడుపునొప్పి రావడం ఆ నొప్పి తీవ్రం కావడం జరిగింది. సుమారు రెండేళ్ళపాటు రసీల హైదరాబాద్, విజయవాడ, రాయవేలూరు తదితర ప్రాంతాల్లోని తొమ్మిది ఆసుపత్రులు తిరిగి చికిత్స పొందినా ఫలితం లేకుండా పోయింది. చివరకు 2017 జూన్




17న నెల్లూరులోని కిమ్స్ (బొల్లినేని) ఆసుపత్రిలో చేరగా అక్కడి వైద్యులు పరీక్షించి రశీలభాను కడుపులో 18-17 సెంటీమీటర్ల పరిమాణం గల దూది (కాటన్) ఉందని నిర్ధారణ అయింది. కిమ్స్ వైద్యులు శస్త్రచికిత్స చేసి ఆమె కడుపులోని కాటన్‌ను తొలగించారు. తనకు జరిగిన ఈ అన్యాయంపై రశీలభాను 2017 నవంబరు 30న వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించారు.

**కనువిప్పు కలిగేలా తీర్పు**


కేసు విచారణలో భాగంగా ఓ అడ్వకేట్ కమీషన్‌ను నియమించడం..అడ్వకేట్ కమీషన్ కిమ్స్ వైద్యులైన డాక్టర్ వంశీకృష్ణను విచారించడం జరిగింది. రశీలభాను కడుపులో దూది వున్న విషయం వాస్తవమేనని పేర్కొన్న ఆయన తాను శస్త్రచికిత్స చేసి దాన్ని తొలగించినట్లు పేర్కొన్నారు. దీనితోపాటు రశీలభాను కాన్పుకు సంబంధించి సీఎంసీ స్పాంజ్ అకౌంట్‌రికార్డును వినియోగదారుల కమీషన్ పరిగణలోకి తీసుకుంది. శస్త్రచికిత్సకు 6 కాటన్ స్పాంజ్‌లు వినియోగించినట్లు స్పాంజ్ అకౌంట్ రికార్డులో నమోదైంది. అందులో ఒక కాటన్ స్పాంజ్‌ను రశీలభాను కడుపులో వదిలేసి కుట్లు వేశారు. రికార్డులో నమోదుచేసిన 6 సంఖ్యను కొట్టివేసి 5గా చేతితో వ్రాయడం కమీషన్ గుర్తించింది. వాదప్రతివాదాలు విన్న తర్వాత వివిధ ఆసుపత్రులలో పొందిన చికిత్సకు.. శారీరిక..మానసిక వేదనకు గురైన రశీలభానుకు రూ. 15 లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాలని నెల్లూరు వినియోగదారుల కమీషన్ ప్రెసిడెంట్ జింకారెడ్డి శేఖర్ తీర్పునివ్వడం గమనార్హం. 45 రోజుల్లో ఈ పరిహారం చెల్లించకపోతే తీర్పు వెలువడ్డ రోజునుండి 9 శాతం వడ్డీతో మొత్తాన్ని చెల్లించాలని ఆయన ఆదేశించారు.

## తాత్కాలిక ఆధార్ సేవలు ప్రారంభం



ఉదయగిరి అక్టోబర్ 26 ప్రభాతవార్త ఉదయగిరి లోని బిట్-1 సచివాలయం నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాత్కాలిక ఆదార్‌సేవలు ప్రారం భించినట్లు ఉదయగిరి ఎంపిడిఓ హైజాక్ ప్రవీణ్ తెలిపారు. బుధవారం ఈ సచివాలయాన్ని సందర్శిం చిన ఆయన తాత్కాలిక ఆధార్ సేవలను ఉదయ గిరిలోని విద్యార్థులు,పౌరులు,ఆధార్‌కు సంబం ధించిన మార్పులు ,చేర్పులు,అప్‌టేడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. త్వరలో మండలంలోని అన్ని సచివాలయాలలో ఆధార్ సేవలు ప్రారంభించబ డతాయని ఆయన తెలిపారు. సచివాలయంలోని రికార్డులు పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు అందజేశారు. బయోమెట్రిక్ హాజర్ నూరు శాతం ఉండాలని సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఒ పిఆర్‌డి ఎన్ మల్లికార్జున,మండల కో ఆర్డినేటర్ గాజుల ఇమ్రాన్ ఉన్నారు.

## మేలు జాతి పశుఉత్పత్తే ధ్యేయం



**కోవూరు అక్టోబర్ 26 ప్రభాతవార్త** జిల్లాలో మేలైన పశుసంపద ఉత్పత్తిని గణనీయంగా పెంచేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎల్‌డిఎ కార్యనిర్వహణాధికారి డాక్టర్ సోమయ్య తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతు ప్రధానంగా కృత్రిమ గర్భదారణ ద్వారా ప్రభుత్వం రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో పెయ్యదూడ ఉత్పత్తి పధకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని దీనిని రైతులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రధానంగా ముర్రా,జెర్సి ,గిర్,సాహివాల్, హెచ్‌ఎఫ్, మొదలైన మేలు జాతి లింగనిర్ధారిత వీర్యనాలికలను అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. ఈపథకం ద్వారా ఒక్కోక్క కృత్రిమ గర్భదారణకు 675 రూపాయాలు విలువగల వీర్యనాలికలను కృత్రిమ గర్భదారణకోసం సబ్సిడిపై అందజేయడం జరుగుతుందని అన్నారు. వాస్తవంగా రెండు వీర్యనాలికలు 1350 రూపాయాలు కాగా రైతు కేవలం 5 వందల రూపాయాలు చెల్లిస్తే ప్రభుత్వం 850 రూపాయాలు సబ్సిడి అందజేస్తుందని అన్నారు. ఒక వేళ కృత్రిమ గర్భదారణద్వారా పెయ్యదూడ పుట్టకపోతే రైతు చెల్లించిన నగదును తిరిగి రైతుకే చెల్లించడం జరుగుతుందని అన్నారు. పశుసంవర్ధకశాకా సహాయకులు పశువులలో ఎదలక్షణాలు గుర్తించి వాటికి కృత్రిమ గర్భదారణ చేయించేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ డిప్యూటి డైరక్టర్ డాక్టర్ బివి సురేష్ .ఏడి డాక్టర్ మాధవిలత,డిఎల్‌డిఎ చైర్మన్ విజయ్‌కుమార్,డైరక్టర్ రమణయ్య,వైద్యులు,పశుసంవర్ధకశాఖ సహాయకులున్నారు.

## 29న గడపగడపకు మన ప్రభుత్వం

**వింజమూరు,అక్టోబర్26,ప్రభాతవార్త:** వింజమూరు మండలం నల్లగొండ్ల పంచాయతీలో ఈనెల 29న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని ఎంపిడిఒ స్వరూపరాణి పేర్కొన్నారు. ఆమె బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వ ఆదేశాలు అందాయన్నారు . ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి , ఇతర ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు. అన్ని శాఖల అధికారులు ఆయా శాఖల ప్రగతి నివేదికలతో కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు సరఫరా చేయబడిన గడపగడపకు మన ప్రభుత్వం మెటీరియల్‌ను వాలంటీర్లవారీగా అందజేసి కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమానికి మండలంలోని జడ్పీటిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొనాలన్నారు.

## పాడిరైతులలో అవగాహన పెంచేలా దృష్టి సారించాలి

**కోవూరు అక్టోబర్ 26 ప్రభాతవార్త:** జిల్లాలో పాడి రైతులలో కృత్రిమ గర్భదారణ విషయంపై వారిలో మరింత అవగాహన పెంచేలా పశు సంవర్ధక శాఖా సహాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ తెలిపారు.కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశువైద్యశాల సమావేశ మందిరంలో కోవూరు సబ్ ఇంజనీర్ పరిధిలోని పశువైద్యులు, పశుసంవర్ధక శాఖా సహాయకులతో కృత్రిమ గర్భదారణకు సంబంధించి ప్రత్యేక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో మేలు జాతి ఆడదూడలు ఉత్పత్తిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించందని అన్నారు. రైతులు కూడా ఈ సేవలను పూర్తి స్ధాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాడిరైతులు అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తుందని వీటిని వారు సద్వినియోగం చేసుకొని పాల ఉత్పత్తి పెంచేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈకార్యక్రమంలో డిఎల్‌డిఎ కార్యనిర్వాహణాధికారి డాక్టర్ సోమయ్య,డిప్యూటి డైరక్టర్ డాక్టర్ సురేష్,పశుసంవర్ధకశాఖా ఏడి డాక్టర్ మాదవిలత, వెటర్నరి ఏఒ సజ్జాద్, డిఎల్‌డిఎ డైరక్టర్ రమణయ్య తదితరులున్నారు.

## పేదలందరికి సంక్షేమ పథకాలు అందించాలి



**ఉలవపాడు, అక్టోబరు 26, ప్రభాతవార్త :** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కరేడు సచివాలయం-3 పరిధిలోఇ ఆకుతోట సంఘం, ధర్మారెడ్డి సంఘం, మర్రిచెట్టు సంఘం, బాలకోటయ్య సంఘం, వాక గ్రామాల్లో బుధవారం నాడు కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీదర్‌రెడ్డి పర్యటించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదలందరికి అందాలన్న ఉద్దేశంతో నిర్వహిస్తున్న కార్యక్రమమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అని తెలిపారు. ఎస్టీ కాలనీలలో పర్యటిస్తున్న సందర్భంగా వృద్దులను కుశల ప్రశ్నలతో పలకరించడంతో ఎమ్మెల్యే తమతో ఆప్యాయంగా మాట్లాడారని వృద్దులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మర్రిచెట్టు సంఘం గ్రామంలోని పర్యటిస్తున్న సమయంలో నెల్లూరు పార్లమెంటు మెంబరు ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేతో పాటు కలసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తిరిగి వివరించారు. మర్రిచెట్టు సంఘం కాలనీ వాసులు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరడంతో ఈ వ్యవహారం కోర్టు పరిదిలో ఉందని త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఆకుతోటి సంఘంలో కొన్ని ప్రాంతాల్లో అంతర్గత రోడ్లు నిర్మించాలని కాలనీ వాసులు కోరడంతో వీలైనంత త్వరలో అంతర్గత రోడ్లు నిర్మించే కార్యక్రమం చేపడతామని తెలిపారు. అర్హత ఉండి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందనివారు ఎవరైనా ఉంటే గ్రామ సచివాలయాల ద్వారా సమస్యలు పరిష్కరించుకొని సంక్షేమ పథకాలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాయిల మస్తానమ్మ, జడ్పీటీసీ చేవూరి అరుణ, వైస్ ఎంపీపీ సయ్యద్ ఫజుల్, కరేడు పంచాయతీ సర్పంచ్ చేవూరి వెంకటేశ్వర్లు, కోఆప్షన్ నెంబరు ఎస్‌కే ఖాదర్‌భాషా, మండలంలోని ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడా ఎంపికలు

**వింజమూరు,అక్టోబర్26,ప్రభాతవార్త:** వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో 27,28,29 తేదీల్లో జరిగే అండర్11,14 , 17 సంవత్సరాల క్రీడాకారులకు క్రీడా ఎంపికలు జరుగుతాయని పాఠశాల పిడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు .వింజమూరు మండల స్థాయి ఎస్‌జిఎఫ్ అండ్ 11, 14,17 సంవత్సరాల వయసు కలిగిన పాఠశాల విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ , వాలీబాల్, బాడ్మింటన్, త్రోబాల్, టెన్నికాయిట్ , యోగా, అథ్లెటిక్స్‌లో ఎంపిక చేయడం జరుగుతుందన్నారు . ఈ జట్టుల ఎంపికలో ఒక్కో పాఠశాల నుండి ఒక్కో క్రీడా అంశంలో ఇద్దరు బాలురు, ఇద్దరు బాలికలు పాల్గొనవచ్చున్నారు. ఈపోటీల్లో పాల్గొనేవారు 11సంవత్సరాలోపు వారు అయితే 1-1-2012, 14సంవత్సరాల వయసువారయితే 1-1-2009, 17సంవత్సరాలయితే 1-1-2005లో పుట్టినవారై ఉండాలన్నారు. ఈ ఎంపిక నిర్వహణకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య అధ్యక్షులుగాను, కార్యదర్శిగా పిడి ప్రభాకర్‌రెడ్డిలు వ్యవహరిస్తారన్నారు. ఈ ఎంపికలో ఇంగ్లీష్‌మీడియంస్కూల్స్, జిల్లాపరిషత్, మున్సిపాల్టీ, కెజిబిజి, మోడల్‌స్కూల్స్, ఏపి రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు అర్హులన్నారు .ఈ ఎంపికకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనాలని వారు కోరారు.

## నేడు ఎంఎల్‌సి ఎన్నికల ప్రత్యేక సమావేశం



**కోవూరు అక్టోబర్ 26 ప్రభాతవార్త:** కోవూరులోని రుక్మిణి కళ్యాణ మండపంలో తూర్పు రాయలసీమ ఎన్నికలకు సంబంధించి గురువారం మధ్యాహ్నం 3 గంటలకు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆద్వర్యంలో ప్రతే ్యక సమావేశం నిర్వహించడం జరుగుతందని జిల్లా వ్యవసాయసలహామండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు.ఈ మేరకు బుధవారం ఆయన కళ్యాణ మండపంలో ఏర్పాట్లు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ సమావేశంలో తూర్పు రాయలసీమపట్టభద్రుల ,ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్దుల పరిచయం,ఓటర్ నమోదు పై కోవూరు నియోజకవర్గ స్ధాయిలో అవగాహన జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా జిల్లా పార్టీ అద్యక్షులు వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి,పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, పోటీలో ఉన్న ఎంఎల్‌సి అభ్యర్దులు పేర్నాటి శ్యాంసుందరరెడ్డి,పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలు హాజరౌతున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కోవూరు నియోజకవర్గ పరిధిలోని 5 మండలాలకు సంబందించిన ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు తప్పక హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కున్నారు.ఈకార్యక్రమంలో డిఎల్‌డిఎ డైరక్టర్ కె దినీష్‌రెడ్డి, జలజవన్ మీషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి,వైసిపి నేతలు శ్యామ్ సుందర్‌రెడ్డి,గయాజ్, కె ప్రసాద్,తదితరులున్నారు.

## కండలేరులో 53.769 టీయంసీల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు), అక్టోబరు 26 ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో బుదవారం ఉదయానికి 53.769 టీయంసీల నీటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జళాశయంలోకి 1130 క్యూసెక్కుల నీరు వస్తుండగా వరదనీటి రూపేణా 500 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1630క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వుండగా జళాశయం నుండి లోలెవల్ స్లూయిస్ నుండి 85 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్‌నుండి 30 క్యూసెక్కుల నీరు,హెడ్ రెగ్యులేటర్ నుండి సత్యసాయి గంగ కాలువలోకి 1700క్యూసెక్కుల నీరు, పిన్నేరు వాగుకు 50 క్యూసెక్కులు, 1 వ బ్రాంచి కెనాల్‌కు 25 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1978 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు తెలిపారు

# నాసిరకం ఎరువులు అమ్మితే చర్యలు



**సైదాపురం, అక్టోబరు 26, ప్రభాతవార్త:** నాసిరకరమైన ఎరువులు, పురుగు మందులు రైతులకు అమ్మితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలోని పురుగు మందుల దుకాణాలను ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎరువులు, పురుగు మందులకు సంబంధించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుగు మందుల దుకాణదారులు ఎవరైనా నాసిరకమైన ఎరువులు అమ్మితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. దుకాణాల్లో నిల్వ ఉన్న మందుల శ్యాంపిల్స్ తీసుకున్నామని, వీటిని పరీక్షల నిమిత్త ల్యాబ్‌కు పంపిస్తున్నామని తెలిపారు. ఆమె వెంట వ్యవసాయ శాఖ సహాయకులు తదితరులు ఉన్నారు.

# నిజాయితీగల ఎంఎల్‌సి అభ్యర్దినే గెలిపించండి




**కలువాయి అక్టోబర్ 26 ప్రభాతవార్త :** రాబోయే ఎంఎల్‌సి ఎన్నికలలో నీతి నిజాయితీ గల అభ్యర్ధిని ఎన్నుకోవాలని బిజెపి వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు పేర్కొన్నారు. కలువాయిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బుధవారం మండలస్ధాయి సమావేశంలో ఎంఎల్‌సి ఎన్నికల గురించి మండల నాయకులతో చర్చించారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతు పాత ఓటర్ లిస్టు రద్దు అవడం వల్ల ఎన్‌రోల్‌మెంట్ నిదానంగా జరుగుతుందని కలువాయిలో సుమారు 4 వేల గ్రాడ్యువేట్ ఓట్లు ఉండగా ఇప్పటి వరకు వెయ్యి ఓట్లు కూడా అయిన పరిస్దితి లేదన్నారు.వీటిపై సచివాలయ సిబ్బంది ,త హసిల్దారు సంబందింత అధికారులు విస్తృతస్ధా యిలో ప్రచారం చేసి ఎన్‌రోల్‌మెంట్ పెంచాలని ఆయన కోరారు.వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత అభివృద్ధి శూన్యం అయిందని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని వ్యవస్ద నాశనమై పోయిందని ఆయన విమర్శించారు.

రాబోయే ఎంఎల్‌సి ఎన్నికలలో నిజాయితీ గల బిజెపి అబ్యర్దిని మాత్రమే గెలిపించాలని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో బిజెవైఎం తిరుపతి జిల్లా ఉపాధ్యాకులు కారు మంచి నరేష్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,నాయకులు చౌదరి,రాకి ,చిన్నయ్య, సుందర్‌రాజా,తదితరులు పాల్గోన్నారు.

# డి.ఎస్.ఆర్ ట్రస్టులో కంప్యూటర్ శిక్షణ దృవీకరణ పత్రాలు అందజేత

**అల్లూరు,అక్టోబర్26,ప్రభాతవార్తః** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని దేవిరెడ్డి శారద చారిటబుల్ ట్రస్టునందు బుధవారం కంప్యూటర్ శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్దులకు ట్రస్టు చైర్మన్ దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి చేతులమీదుగా సర్టిఫికేట్‌లు అందజేశారు.ఈసందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేవిరెడ్డి శారద స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్‌నందు 20మంది విద్యార్దినీ విద్యార్దులు కంప్యూటర్ శిక్షణ పూర్తిచేసుకున్నారని మాట్రస్టుద్వారా ఇటువంటి శిక్షణాకార్యక్రమాలు విస్తృతం చేస్తామని ఈఅవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చా రు.ఈకార్యక్రమంలో ట్రస్టు అడ్మిన్ మేనేజర్ అనిల్‌కు మార్‌రెడ్డి ,స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జ్ రామ చంద్రరావు ,పెంచల బాబు,తది తరులు పాల్గొన్నారు.



# మాల్యాద్రి మృతి పార్టీకి తీరనిలోటు

**జలదంకి,అక్టోబర్26,ప్రభాతవార్తః**ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీ సైనికుడు అకాల మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ఉదయగిరి మాజీశాసనసభ్యుడు బొల్లినేని వెంకటరామారావు అన్నారు.బొల్లినేని బుధవారం జలదంకి మండలం గోపన్నపాళెం విచ్చేశాడు.గ్రామానికి చెందిన టి.డి.పి సీనియర్ నేత నల్లపనేని.మాల్యాద్రి ఇటీవల మృతిచెందాడు.ఈసందర్భంగా బొల్లినేని మృతుని నివాసానికి వెళ్ళి కుటుంభ సభ్యులను పరామర్శించాడు.మాల్యాద్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించాడు.మృతికిగల కారణాలను అడిగితెలుసుకున్నాడు.ఆకుటుంబానికి అండగా వుంటామని ప్రకటించాడు.ఆయన వెంట మండలపార్టీ అధ్యక్షుడు పులి గుంట.మధురెడ్డి,మండల నాయకులు మాదిరెడ్డి. సుబ్బారెడ్డి, కంచర్ల. వినోద్, మందపల్లి. మాల్యాద్రి తదితర పంచాయతీ నేతలు కార్యకర్తలు వున్నారు.



# అల్లూరులో ఫ్యామిలి ఫిజీషియన్

**అల్లూరు,అక్టోబర్26,ప్రభాతవార్తః** అల్లూరు3 సచివాలయం పరిధిలో పోలేరమ్మ దేవస్తానంవద్ద బుధవారం ఇస్కపల్లి రైతులు డాక్టర్ నవీన్‌కుమార్ ఆద్వర్యంలో ఫ్యామిలి ఫిజీషియన్ వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు.ఈసందర్భంగా డాక్టర్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ అల్లూరులో మొదటిసారిగా ఫ్యామిలి ఫిజీషియన్ విధానం (కుటుంబ డాక్టర్ ) కార్యక్రమాన్ని ప్రజలకు అందుబాటులో వుండేవిదంగా ఇస్కపల్లి వైద్యసిబ్బందితో షుమారు 77మంది స్తానికులు వైద్యంకోసం విచ్చేయగా వారకి బి.పి,షుగర్‌లు తదితర వైద్యపరీక్షలు మందులు ఉచితంగా పంపిణీచేశారు.అల్లూరు మండలానికి నూతనంగా ఏర్పాటు 104 వాహనంద్వారావైద్యపరీక్షలు నిర్వహించామని ఇకనుంచి అల్లూరు ప్రజలకు104వాహనంద్వారా వైద్యసేవలు అందుతాయన్నారు.ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ యోగవల్లి,ఇస్కపల్లి వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



## అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందాలి

**కోవూరు అక్టోబర్ 26 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని ప్రభుత్వ పథకాలు అర్హత కల్గిన వారందరికి అందజేసేలా వాలంటరీలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపిడిఒ శ్రీహరి తెలిపారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయితీ ఆవరణంలో బుధవారం వాలింటరీలతో ప్రతే ్యక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి వాలింటరీ వారివారి పరిధిలో ఉన్న 50 కుటుంబాలకు సంబంధించి పూర్తి స్ధాయిలో సమాచారం వారి వద్ద ఉండాలని అన్నారు. అర్హత కలిగి ఎవ్వరికైనా ప్రభుత్వ పథకం రాకపోతే అటువంటి వారిని గుర్తించి వారికి అందించేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిపి టి పార్వతీ మాట్లాడుతు వాలంటరీలు చేస్తున్న సేవలు అభినందనీయమని ఇదే స్పూర్తితో నిరంతరం కొనసాగించేలా చూడాలని అన్నారు.

ముఖ్యమంగా ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని ఇంటిముందుకే అందించడంలో వాలింటరీలు పోషిస్తున్న పాత్ర ఎనలేనిదని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి విజయశ్రీ,గ్రామ సచివాలయ ఉద్యోగులున్నారు.



## భవన నిర్మాణకొలతలు పరిశీలన

**సైదాపురం, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సైదాపురంలోని నూతన ప్రజా పరిషత్ భవన నిర్మాణ కొలతలను ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్, పీఆర్ డీఈఈ ఏడుకొండలు, పీఆర్ ఏఈఈ దయాల్‌లు బుధవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల పరిషత్ నూతన భవనానికి ఆమోదించిన ప్లాన్ ప్రకారం నిర్మించేందుకు గాను కొలతలు వేసి మార్కింగ్ వేయడం జరిగిందని తెలిపారు. భవన నిర్మాణానికి సంబంధించి రూ.1.6 కోట్లతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

ఈ నిధులకు సంబంధించి జిల్లా పరిషత్ 15వ ఫైనాన్స్ గ్రాంట్ నుంచి కోటి రూపాయలు, మండల పరిషత్ 15వ ఫైనాన్స్ గ్రాంట్స్ నుంచి రూ.60 లక్షలతో నిర్మించడం జరుగుతుందన్నారు.



## ఈ నెల 27 నుండి క్రీడా జట్ల ఎంపిక



**సంగం అక్టోబర్ 26 ప్రభాతవార్త** సంగం మండల స్థాయి ఎస్.జి .ఎఫ్ అండర్ 11,అండర్ 14, అండర్ 17 సంవత్సరాల వయస్సు కలిగిన పాఠశాలల విద్యార్థులకు క్రీడా జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు పాంశాలప్రధానోపాధ్యాయులు డి.మాల్యాద్రితెలిపారు. కోకో,కబడి,వాలిబాల్, బ్యాట్‌మెంటన్‌బాల్, బ్యాట్ మెంటన్, త్రోబాల్ , యోగా అథ్లెటిక్స్, టెన్నికాయిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 27వ తేది నుండి 29 వరకు క్రీడా జట్ల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఈఎంపిక నిర్వహణకు అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలా ్యద్రి,పాఠశాల పి.డి మ ధుసూదన్‌రావు వ్యవహారించ నున్నట్లు తెలిపారు.ఈ ఎంపికలలో ఇంగ్లీషుమీడియం హైస్కూల్,గవర్నమెంట్ హైస్కూల్ ్స,అప్పర్‌ప్రైమరీ స్కూల్స్,జిల్లా పరిషత్ పాఠశాలలు,ఏపి రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకుల పాఠశాలల విద్యార్థులందరు అర్హులేనని వారు తెలిపారు.ఈ ఎంపికలలో మండలంలోని వ్యాయామా ఉపాధ్యాయులందరు పాల్గొని విజ యవంతం చేయాలని కోరారు.

## తిప్పలో యువతకు జీవనోపాధికి చర్యలు



**బిట్రగుంట,అక్టోబర్26,ప్రభాతవార్తః**బోగోలు మండలం కప్పరాళ్ళ తిప్పలో యువతకు ఉపాదిఅవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉన్నతాదికారులు అన్ని శిఖలను సమన్వయం చేసుకొని బుధవారం ప్రక్రియను ప్రారంబించారు.నాటుసారాకు స్తావరంగా వున్న కప్పరాళ్ళతిప్పలో నిరుద్యోగ యువతీ,యువకులు అసాంఘిక,చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా జీవనోపాదికి అవకాశాలు కల్పిస్తే గ్రామం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం ఇటీవల సంకల్పించిన విషయం విధితమే అందులో డి.ఆర్.డి. ఎ,ఐ. టి.డి.ఎ, డ్వామా,పశుసంవర్ధకశాఖ,జిల్లా ఉపాదికల్పనాశాఖతో పాటు వివిద వాణిజ్యబ్యాంకుల ఉన్నతాదికారులు పాల్గొని యువతీ,యువకుల వారుకనపరచే వృత్తులపై డేటాను స్వీకరించారు.త్వరలో వీరందరికి ఉపాది అవకాశాలు కల్పించి సారా రహితగ్రామంగా తిప్పను తీర్చిదిద్దాలన్న సంకల్పనతో ప్రభుత్వం ఈకార్యక్రమం రూపొందించింది.ఈఉన్నతాదికారుల బృందంలో ఎం.పి.డి.ఒ గోవిందరావు,స్తానిక సర్పంచ్ అనిత,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేటినుంచి మండలస్తాయి క్రీడాజట్ల ఎంపికలు

**బిట్రగుంట,అక్డోబర్26,ప్రభాతవార్తః** బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రాంగణంలో ఈనెల27నుంచి 29వరకు జిల్లా విద్యాశాఖాది అదేశాలమేరకు మండలస్తాయి పాఠశాలల్లో చదువుతున్న 11నుండి 17 సంవత్సరాలలోపు బాల,బాలికలకు వివిధ క్రీడలకు సంబందించి క్రీడాకారులను ఎంపిక చేయబడుతుందని పాఠశాల ప్రదానోపాద్యాయుడు రవీంద్రనాద్‌ఠాగూర్ తెలిపాడు.ఈనెల 27న అత్లిటిక్స్ ,28కొకొ,కబడి,బ్యాట్‌మెంటన్,బాల్ బ్యాట్‌మెంటన్ 29న వాలీబాల్,త్రోబాల్,యోగా,టెన్నికాయిడ్‌కు సంబందించి ఎంపికలు వుంటాయని ఆయన తెలిపాడు.

## విద్యార్థి దశలోనే రక్తదానంపై అవగాహన ఉండాలి




**కావలి,రూరల్,అక్టోబర్26,ప్రభాతవార్తః** విద్యార్థిదశలోనే రక్తం అందులోని గ్రూపులు మరయు రక్తదానంపై అవగాహన కలిగివుండాలని సర్వాయపాళెం ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి లక్ష్మీమాధురి తెలియ జేశారు.జాతాయ రక్తదాన మాసోత్సవాలలో భాగంగా పాఠశాల ఎన్.సి.సి విభాగం ఆద్వర్యంలో బుధవారం కావలిమండలం సర్వాయపాళెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో బ్లడ్ గ్రూపింగ్ నిర్వహించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాద్యాయుడు పి.వి రమణ అధ్యక్షతన జరిగినకార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీమాధురి మాట్లాడారు.రక్తంలోని గ్రూపుల గూర్చి వివరించారు.ప్రతి విద్యార్థి తమ పాఠశాల గుర్తింపుకార్డులో తమ రక్తగ్రూపును నమోదుచేయించుకోవాలని తద్వారా అత్యవసర పరిస్తితులలో అప్రమత్తం కావచ్చని అన్నారు.ప్రధానోపాద్యాయులు పి.వి రమణ మాట్లాడుతూ త్వరలో పాఠశాల ఉపాద్యాయులు మరియు గ్రామ ప్రజలతో రక్తందానం నిర్వహిస్తామని తెలియజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఎన్.సి.సి విభాగం కేర్‌టేకర్ కె.వి రత్నం,హిందీ ఉపాద్యాయులు ఫిరోజ్,జంతుశాస్త్ర ఉపాద్యాయులు నాగరాజు,మరయు రెడ్‌క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయక్షేత్ర పరిశీలన



**కావలి,రూరల్,అక్టోబర్26,ప్రభాతవార్తః** కావలి రూరల్‌మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రీజనల్ ప్రోగ్రామ్ కోఆర్డ్‌నేటర్ వెంకట్‌రావు,జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ మాలకొండయ్యలు బుధవారం గ్రామంలోని ఎర్ర మాధవరావు,చినమాలకొండయ్య,మాల్యాద్రి,పురుషోత్తం అనే రైతుల క్షేత్రంలో వేసిన 18రకాల పంటలను పరిశీలించడం జరిగింది.వారికి తగిన సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది.కావలి మండల సమాఖ్యలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమీక్షించిసలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది ఈకార్యక్రమంలో కళావతి,పున్నారావు,శ్రీకాంత్,శ్రీహరి,శ్రీనివాసులు,మా ధవ,భాస్కర్,రమేష్,మాల్యాద్రి,జగదీష్,సురేష్ శ్రీనివాసులు,సుకుమార్,పవిత్ర మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానానికి స్టీలు ప్లేట్లు వితరణ

**రాపూరు, అక్టోబరు 26 ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా బుదవారం ఆలయంలో ప్రా రంబించిన అన్నదానానికి రాపూరు లోని కోత్తపేటకు చెందిన కలిమిలివాసుదేవరావు స్టీలు ప్లేట్‌లను ఆందజేశారు. ఈ సందర్భంగా స్వాము లకు అవసరమైన 108 స్టీలు బోజనం ప్లేట్లను ఆయన ఆలయ కమిటీ వారికి ఆందజేశారు.

## త్వరితగతిన నాడు..నేడు పనులపై సమీక్ష

**రాపూరు, అక్టోబరు 26 ప్రభాతవార్త** మండలంలో నాడు..నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాపూరు మండల విద్యాశాఖాధికారి గుండవోలు శ్రీనివాసులు కోరారు. బుదవారం రాపూరు మండల సమావేశ మందిరంలో నాడు..నేడు పనులపైమండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధానోపాధ్యాయులకు నాడు.. నేడు పనుల నిర్వహణ, మద్యాహ్న భోజనం, ఫేసియల్ యాప్, స్టూడెంట్ రిజిస్టర్‌నిర్వహణ, సర్వీసు రిజిస్టర్ నిర్వహణ తదితర అంశాలపై శ్రద్ధ చూపాలని కోరారు. పాఠశాలకు సెలవు తీసుకునేసమయంలో ఉపాధ్యాయులు ముందుగా సమాచారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో తహశిల్దార్ వేణు,అర్‌డబ్ల్యూఎస్ ఎఇ అంజనేయులు, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌ఫిలు పాల్గోన్నారు.

## వర్గవిభేదాలు పక్కనపెట్టి పార్టీకోసం పనిచేయండి



**కొండాపురం,అక్టోబరర్26,ప్రభాతవార్తః** వర్గవిభేదాలు ప్రక్కనపెట్టి పార్టీకోసం ప్రతివక్క కార్యకర్త పనిచేయాలని ఉద యగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు అన్నారు.బుధవారం కొండాపురం మండలం సాయిపేటలో జరిగిన క్లస్టర్ సమావేశానికి ఆయన ముఖ్య అతిదిగా విచ్చేసి మాట్లాడారు.మండ లంలోని ప్రతివక్క కార్యకర్త వక సైనికుడాగా పనిచేయాలన్నారు.వచ్చే ఎన్నికల్లో ప్రతివక్క కార్యకర్త బాగాకష్టపడి పనిచేసి కొండాపురం మండలాన్ని టి.డి.పి కంచుకోటని నిరూపించాలన్నారు.అక్కడక్కడా చిన్న,చిన్న వర్గ విభేదాలు వున్నప్పటికి వాటిని ప్రక్కనపెట్టి అందరూ కలసికట్టుగా పనిచేస్తే టి.డి.పి పార్టీ సునాయాసంగా గెలుస్తుందన్నారు.వచ్చేనెల 12వ తారీకున సాయిపేటలో ఏర్పాటుచేసే ఎన్.టి.ఆర్ విగ్రహ ప్రారంబోత్సవానికి పార్టీరాష్ట్ర నాయకులు, జిల్లానాయకులు వస్తారన్నారు.కార్యకర్తలు అభిమానులు అదికసంఖ్యలో పాల్గొనాలని సూచించారు.ఈయన వెంట దర్శి మాజీఎం.ఎల్.ఎ పాపారావు,మాజీ జట్.పి చైర్మన్ చెంచల్ బాబుయాదవ్,మండలస్తాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో కాన్పుల శాతం పెంచాలి



**కొండాపురం,అక్టోబర్26,ప్రభాతవార్తః** ప్రభుత్వ వైద్యశాలలో కాన్పుల శాతం పెంచాలని కందుకూరు డిప్యూటి డిఎమ్ అండ్ హెచ్‌ఒ ప్రియంవద అన్నారు.బుదవారంకొండాపురం మండలం నేకునామ్‌పేటలో జరుగుతున్న ఇంటింటికి వైద్యం అనే కార్యక్రమాన్ని పరిశీలించేందుకు విచ్చేశారు.ఇక్కడ ఎలా జరుగుతుంది,స్తితిగతులు అడిగి తెలుసుకున్నారు.అనంతరం కొండాపురం వైద్యశాలను పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ వైద్యశాల పరిధిలో కాన్పులశాతం పెంచాలన్నారు.గర్భవతులు ప్రవేట్ వైద్యశాలకు వెళ్ళకుండా ప్రభుత్వ వైద్యశాలలోనే కాన్పులు జరిగేవిధంగా చూడాలన్నారు.గ్రామాలలో ప్రజలకు ప్రవేటు వైద్యశాల లకు వెళ్ళి డబ్బులు వృధాగా ఖర్చుచేసుకోకుండా ప్రభుత్వవైద్యశాలలలోనే ఉచితంగా సురక్షితంగా కాన్పులు జరుపుకోవాలని గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి నసీరుద్దీన్,చంద నప్రియ,సి.హెచ్.ఒ చెంచురామయ్య తదితర సిబ్బంది వున్నారు.

## పించన్‌రాని వికలాంగునికి ఆర్ధిక సాయం చేసిన యంఎల్‌ఏ మేకపాటి



**కలిగిరి, అక్టోబర్26, ప్రభాతవార్త;** తాను విక లాంగుడినని తనకు ప్రభుత్వం ఇచ్చే పించను ఇంతవరకు రాకపోవడంతో పోషన ఇబ్బందిగా మారిందని కలిగిరి మండలం పెద్దపాడుకు చెం దిన షేక్ మౌలాలి వ్యక్తి గడపగడపకు వచ్చిన ఉదయగిరి యంఎల్‌ఏ ఎదుట బాదపడ్డాడు. తనకు ఏవిదమైన కుటుంబ పోషణ జరగడం లేదని అదికారుల చుట్టూ తిరుగుతున్నా న్యా యం జరగడం లేదన్నారు.వెంటనే అధికా రులను పిలిచిన మేకపాటి ఇలాంటివారిక కద య్యా అధికారులు పనులు చేయాలిమీకు దం డం పెడతా పేదలను సాయప డండి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేవిదంగా చూడండంటూ అది కారులకు తెలిపాడరు. పక్కనే ఉన్న సచివాలయ శిబ్బంది సర్వర్‌లో ప్రాబ్లమ్ వల్ల పించను రాలేదన్నారు. వెంటనే చెలించిపోయిన యంఎల్‌ఏ నీకు నేను రు 10వేలు ఇస్తాను. ఈసారితప్పక పించన్ వస్తుందంటూ మౌలాలీకి బరోసా ఇవ్వండంతో అక్క డున్నవారు ఆనందం వ్యక్తంచేశారు.ఈకార్యక్రమంలో వైసిపి ప్రచాం ్కాదర్శి శాంతకుమారి, బొల్లినేని వెంకట సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప గుడిలో అన్నదాన కార్యక్రమం



**కందుకూరు,అక్టోబర్26,ప్రభాతవార్త** కార్తీకమాసం ఆరంభ సందర్భంగా స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ప్రతి ఏటా దీక్ష తీసుకున్న స్వాముల కోసం మధ్యా హ్నం పూట అన్నదానాన్ని ఏర్పాటు చేయ డం జరుగుతోంది.జనవరి 1వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారు.ఇందులో భాగంగా బుధవారం టిడిపి నెల్లూరు పార్ల మెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఈ కార్యక్రమాని ్న ప్రారంభించారు.స్వామి వారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి రాజేష్ ప్రత్యేకంగా స్వాములకు వడ్డించారు.అయ్యప్ప దీక్షా పరుల ఆశీస్సులను తీసుకున్నారు. ఆయనతోపాటు టిడిపి రాయలసీమ పట్టభద్రుల అభ్యర్ధి కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రాపూరు అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం ప్రారంభం



**రాపూరు, అక్టోబరు 26 ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు,శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా స్వాములకు అన్నదాన కార్యక్రమం బుదవారం ప్రారంబించారు.ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. మద్యాహ్నం స్వామి వారికి పూజలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో తోలిరోజు అన్నదానానికి దాతగా రాపూరు ఎఎస్‌ఐ జనకుల వెంకటేశ్వర రావు,సుహాసీని దంపతులు వ్యవహరించారు. దాతల సహాయంతో 41 రోజుల పాటు అనగా మండలం రోజులు ఈ అన్న దాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదం స్వీకరించారు.

## ఆటో మరమ్మత్తులకి లక్షవిరాళం అందజేసిన డాక్టర్ రామస్వామి



**కావలి,అక్టోబర్26,ప్రభాతవార్తః** కావలి పట్టణంలోని సంయుక్త సేవాసంస్త అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర నడుపుకుంటూ సేవాకార్యక్రమాలతోపాటు జీవనం సాగిస్తున్న ఆటో మరమ్మత్తులకి కావలి డాక్టర్ రామస్వామి సూపర్‌స్పెషాలిటి వైద్యశాల చైర్మన్ డాక్టర్ మంచిగంటి.రామస్వామి లక్ష రూపాయలు అందజేసి అందరి ప్రశంశలందుకున్నారు.బుధవారం ఆయన కుమార్తె మంచిగంటి.సుఖ్యాతి పుట్టినరోజు సందర్భంగా లక్ష రూపాయలు అందజేసి అటో మరమ్మత్తులు చేయించాడు.ఈరోజు ఆటోను ఆయనే ప్రరంబించారు. ఈసం దర్భంగా మాట్లాడారు.సురేంద్ర తన అటోద్వారా కుటుంబాన్ని పోషించుకోవడమే కాకుండా సామాజిక సేవలకు తనఅటోను ఉపయోగించడం ఎంతైనా అభినందనీయమన్నారు.ఈఅటో పూర్తిగా దెబ్బతిని నడపడానికి కూడా కష్టంగావుందని తెలుసుకున్నానన్నారు.తన కూతురు మంచిగంటి.సుఖ్యాతి పుట్టినరోజునాడు ఆటో మరమ్మత్తులకు నెల్లూరుకు పంపించి తన స్వీయనిధులతో లక్ష రూపాయలు ఖర్చుపెట్టి ప్రారంబించడం జరిగిందన్నారు.ఈఆటో ద్వారా ఇంకా సేవలు కొనసాగిస్తూ కుటుంబజీవనానికి ఉపయోగించుకోవాలని డాక్టర్ మంచిగంటి రామస్వామి తెలిపారు.ఈకార్యక్రమంలో నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యుడు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గంధం.ప్రసన్నాంజనేయులు పాల్గొని మాట్లాడారు.సురేంద్ర ఆటో పూర్తిగా చెడిపోయి నిలిచిపోయిందని డాక్టర్ రామస్వామి దృష్టికి తీసుకుపోయానన్నారు.దానగణశీలి సేవాతత్పరుడు డాక్టర్ రామస్వామి స్పందించి ఆటో మరమ్మత్తులకు లక్షరూపాయలు వెచ్చించి బాగుచేయించి ఇవ్వడం ఎంతైనా ప్రశంశనీయమన్నారు.ఆయనకు ఈసందర్భంగా ధన్యవాదాలు చెపుతున్నానన్నారు.సంయుక్త సేవాసంస్త వ్యవస్తాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ తన కుటుంబ జీవనాదారంకోసం ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ రామస్వామికి జీవితాంతం ఋణపడి వుంటానని కృతగ్నతలు తెలిపారు.ఆటో ద్వారా మరింతగా సేవలు కొనసాగిస్తానని తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఆర్.వి.డి.ఎస్ వెంకట ేశ్వర్లు, అతిధిహోటల్ యజమాని అర్వపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్యవైశ్యుల ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం

**పొదలకూరు అక్టోబర్ 26 ప్రభాతవార్త** శాంతియుతంగా ఉద్యమం చేసి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహానుభావుడు ,భారతదేశం గర్వించదగ్గ వ్యక్తి జాతిపిత మహాత్మాగాంధీని రాష్ట్ర ఎస్‌సి కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ అనే వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల నిరసన కార్యక్రమం చేపట్ట ను న్నట్లు ఆర్యవైశ్య మండల నాయకుడు పొట్టి సుధాకర్ ఒక ప్రకటనలో తెలి పారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ముక్కాల ద్వారకనాద్, పొ ట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రూరల్ నాయకుల ఆదేశాల ప్రకారం పొదల కూరు పట్టణంలోని ఆర్యవైశ్యులు పొట్టి శ్రీరాములు విగ్రహం వద్దకు రావాలని 27 వ తేది గురువారం ఉదయం 10 గంటలకు రావాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఈకార్యక్రమాన్ని చేపడుతు పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద మహాత్యాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలోని ఆర్యవైశ్యులంతా ఈ కార్యక్రమంలో పాల్గోనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయనతోపాటు పొదలకూరు పట్టణ,నెల్లూరు రూరల్ ఆర్యవైశ్యుల నాయకులు ఉన్నారు.

## ఆధార్‌సేవలను సద్వినియోగం చేసుకోండి

**అనంతసాగరం,అక్టోబర్26,ప్రభాతవార్త:** ఆధార్‌మొబైల్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని అనంతసాగరం మండల అభివృద్ధి అధికారి ఎ.మధుసూధన్‌రావ్ బుధవారం తెలిపారు. జిల్లాకలెక్టర్ కె.వి.యన్.చక్రధర్‌బాబు ఆదేశాల మేరకు శుక్ర, శనివారం ఆధార్ మొబైల్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కొత్త ఆధార్‌కార్డు నమోదు చేయడం 5నుంచి 15సంవత్సరాల వయసు వారు ఆధార్ నమోదు, వేలు ముద్రలు, చిరునామా, పోన్ నెంబర్ లింకు, బయోమెట్రిక్ అప్‌డేట్ చేయబడుతుందని ఆయన తెలిపారు. 2010నుండి 2016 లో ఆధార్ నమోదు చేసుకున్న వారు తప్పనిసరిగా అప్‌డేట్ చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఆధార్ నమోదు చేసుకున్న తమ ఒరిజినల్ ఆధార్‌కార్డు తీసుకువచ్చి అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ఈ ఆధార్ మొబైల్ క్యాంప్‌లు అనంతసాగరంలోని ఉన్నత పాఠశాలలో , సోమశిల లోని ఉన్నతపాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కోనలో వైభవంగా స్వాతి నక్షత్ర వేడుకలు



**పెంచలకోన(రాపూరు), అక్టోబరు 26 ప్రబాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా బుధవారంకోనలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారి ఆలయంలో స్వామి వారి మూలవిరాట్‌కు ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పలు రకాలైన సుగంద ద్రవ్యాలు, పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించారు.తదుపరి స్వామి వారికి చందనోత్సవం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైన స్వర్ణ గరుడ వాహనంపై వుంచి కోనలోనిమాఢవీదులలతో క్షేత్రోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధార్చాకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి,అర్చకులు శశీ స్వామి, మధుస్వామి, ప్రదీప్ స్వామి, వేదపండితులు త్రీనాధ్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు వున్నారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు.

## భక్తి శ్రద్ధలతో కార్తీక మాసం ప్రారంభం పూజలు



**రాపూరు, అక్టోబరు 26 ప్రభా తవార్త** హిందువులకు అత్యంత పవిత్రమైన కార్తీకమాసం ప్రా రంభం సంద ర్భంగా బుదవారం భక్తులు భక్తి శ్రద్ధలతోపూ జలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద యం పలువురు భక్తులు చెరు వులలో స్నానాలు ఆచరించి, శివాల యానికిచేరుకోని స్వామి వారికి పూ జలు నిర్వహించారు.సా యంత్రం రాపూరులోని శివాలయంలో పెద్ద ఎత్తున మహిళాభక్తులు స్వామి వారికి పూజలు నిర్వహించి కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయ అర్చక స్వా ములు శివాలయంలో నిధ్వజస్దంబానికి శిఖర ధీపం వెలి గిం చారు. శ్రీశ్రీశ్రీ మహవిష్ణువు ఆలయంలో సైతం స్వామి వారికి పూజలు నిర్వహించి అకాశదీపం వెలి గించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గన్నారు.

## 28న వీవీపాలెంలో ఉచిత వైద్యశిబిరం

**వలేటివారిపాలెం అక్టోబరు 26, ప్రభాతవార్త** యోగ్ దయాగ్నసిస్ కేంద్రం హైదరాబాద్ అధినేత మరియు పోలినేనిపాలెంకు చెందిన కంచర్ల సుధాకర్ ఆధ్వర్యంలో వలేటివారిపాలెంలో ఈ నెల 28,29,30తేదీలలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండల పరిసర ప్రజలకు నిర్వహకులు విజ్ఞప్తిచేస్తున్నారు.ఇటీవల ఆయన కందుకూరులో నిర్వహించిన ఈ ఉచిత వైద్యశిబిరంలో అనేక మంది పాల్గొని వైద్యసేవలు పొందారు. ఈనేపద్యంలో పలువురు బందుమిత్రుల సూచనలు మేరకు ఆయన వలేటివారిపాలెం ప్రాంత ప్రజానీకానికి వైద్యసేవలు అందించునిమిత్తం ఈ కార్యక్రమం చేపట్టినట్లు యోగ్ సంస్ద ప్రతినిధి గుత్తా నాగ్‌మోహన్ తెలిపారు.

# జిల్లాకు మరో మణిహారం ఏపిజెన్‌కో మూడవయూనిట్




**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 26 ప్రభాతవార్త** జిల్లాలోని ముత్తుకూరు మండలం నేలటూ రు లోని ఏపిజెన్‌కో మూడవయూనిట్ ప్రారం భా నికి సిద్దమై జిల్లాకు మరో మణిహారం కా నుంది. 800 మె గా వాట్ల యూనిట్ల సామర్ధ్యం తో డెజిన్ సంస్థ వివర ణాత్మకంగా రూపొం దించిన డిజైన్‌తో ఈ యూనిట్ సిద్ధమైంది. పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా రూ. 5935.87 కోట్ల రూపాయలు.. ఆంధ్రరాష్ట్ర విద్యు త్ ఆర్ధికసంఘం మంజూరుచేసిన రూ. వెయ్యి కోట్ల రూపాయల రుణంతో ఈ మూ డవయూనిట్‌ను ఏర్పాటుచేయడం గమనార్హం.

**విద్యుత్ కొరత తీర్చడమే లక్ష్యంగా..** రాష్ట్రంలో విద్యుత్ కొరత తీరుస్తూ తద్వారా రాష్ట్రం పారిశ్రా మికంగా అభివృద్ది చెందాలన్న లక్ష్యంతో జిల్లాలోని ముత్తుకూరు మండలం నేలటూరులో ఏపిజెన్‌కో ధ ర్మల్‌పవర్ స్టేషన్ ఏర్పాటయింది. ఇప్పటికే రెండు 800 మెగావాట్ల యూనిట్ల నిర్మాణాలు పూర్తి చేసు కొని విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్న శ్రీదామో దరం సంజీవయ్య ధర్మల్ పవర్ స్టేషన్‌లో మరో 800 మెగావాట్ల యూనిట్ ఏర్పా టుకావడం..నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి దీనినిజాతికి అంకితం చేయనుండడం గమనార్హం.

**2016లో మొదలయిన నిర్మాణ పనులు** నేల టూరులోని ఏపిధర్మల్ పవర్‌స్టేషన్ (శ్రీదామోదరం సంజీవయ్య) రెండు యూనిట్లు (ఒక్కొక్కటి 800 మెగావాట్ల యూనిట్లు) విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుం డగా 3వ యూనిట్ నిర్మాణం 2016లో మొద లయింది. పవర్‌ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా రూ. 5935.87 కోట్లు, ఆంధ్రరాష్ట్ర విద్యుత్ ఆర్ధికసం ఘంమంజూరు చేసిన రూ. వెయ్యి కోట్ల రూపాయల రుణంతో ఈ మూడవ యూనిట్ ఏర్పాటయింది. డెజిన్ సంస్థ వివరణాత్మకంగా డిజైన్ చేసిన ఈ యూనిట్ తదుపడి డీసీపీఎల్ వారు ప్రాజెక్ట్ నిర్మా ణంలో సలహాదారుగా వ్యవహరించారు. ఇక 3వ యూనిట్‌కు సంబంధించిన బాయిలర్, టర్బయిన్, జనరేటర్ పనులు బీహెచ్ఈఎల్ సంస్థకు అప్పజెప్ప గా సివిల్‌పనులు టాటా ప్రాజెక్ట్ లిమిటెడ్ వారికి అ ప్ప జెప్పారు. నూరుశాతం దేశీయ బొగ్గుతో ఈ యూనిట్ బాయిలర్ నడుపబడుతుంది. రోజుకు 9,312 టన్నుల బొగ్గును ఈ మూడవ యూ నిట్‌లో విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించనున్నారు. ఇందుకోసం మహానది బొగ్గు గనులతో ఏడాదికి 3,548 మిలియన్ టన్నులు సరఫరా చేసేలా



ఒప్పందం కుదుర్చుకున్నారు. ఎంఓ ఈఎఫ్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ విభాగాల నుండి అన్ని పర్యావరణ అనుమతులు చట్టబద్ధంగా పొందిన ఈ యూనిట్‌తో అనేక ప్రయోజనాలు ఇమిడివుండడం గమనార్హం. సూపర్, క్రిటికల్ రెండు పాసుల బా యిలర్ యూనిట్ ద్వారా ఎక్కువ సమర్ధత, తక్కువ కాలంలో కాలుష్యంతో నిర్వహించడం వల్ల తక్కువ ధరకు విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలతో విద్యుత్ కొను గోలు ఒప్పందాలు చేసుకున్న నేపథ్యంలో ప్రస్తుతం వున్న నాలుగు 400 కేవీలైన్ల ద్వారా విద్యుత్ సర ఫరా జరు గుతుంది. ఇందుకు సంబంధించి రెండు దశలకుగానూ మొత్తం 410 ఎకరాలలో గ్రీన్‌బెల్ట్ నిర్మించడం గమనార్హం.

**స్దానిక యువతకు ఉద్యోగావకాశాలు** సోమశిల, కండలేరు రెండు ప్రధాన జలాశయాలతోపాటు కృష్ణ పట్నం పోర్టు, రామాయపట్నం పోర్టు, పవర్‌ప్లాంట్ నిర్మాణాలతో సుదూర సముద్రతీరం కలిగి ఎన్నో ప్రాము ఖ్యతలు సంతరించుకున్న నెల్లూరుజిల్లా చిత్రపటంలో శ్రీదామోదరం సంజీవయ్య ధర్మల్ పవర్‌స్టేషన్ 3 యూనిట్ మరో కలికితురాయిగా చేర నుంది. ఈ యూనిట్ వల్ల స్దానిక యువతకు రాబో యే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభిం చనున్నాయి. అలాగే రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు తీరడంతోపాటు పెద్ద ఎత్తున విద్యుత్ ఆధారిత పరిశ్రమల స్దాపనకు రాష్ట్రం వేదిక కానుంది.

# పేదలకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తాం

**చేజర్ల, అక్టోబర్26,ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాల్లో పేదల భూములను భూస్వాములను ,గ్రామ పెద్దలు ఆక్రమించుకుంటున్నారని ఈ విష యం రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా స్పం దించడం లేదని , పేదలకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేవరకు తమ పోరాటం ఆగదని భారతీయజన తాపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనే యరెడ్డి పేర్కొన్నారు. బిజెపి ఆధ్వర్యంలో రెండురో జులుగా చేస్తున్న రిలే నిరాహారదీక్షలకు ఆయన మ ద్ధతు పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డు తూ బలం కలిగినవారు పేదల భూములను ఆక్ర మించుకోవడం , ఫెన్సింగ్ రాళ్ళు నాటుతున్నారని , చెలానాకట్టి కొలతలు వేయించి హద్దు రాళ్ళను నాటితే తిరిగి వాటిని తొలగిస్తున్నారని ఈ విషయమై రెవెన్యూ అధికారులను కలిస్తే తిరిగి కొలి పించడం , రాళ్ళు నాటించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సిబ్బంది వెళ్ళిపోగానే ఆ రాళ్ళను పెరికివే యడం మండలంలో పరిపాటిగా మారిందన్నారు. అలాంటివారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయాల్సిన రెవెన్యూ సిబ్బంది మిన్నకుం డిపోవడం వలన బలవంతులు వారి ఇష్టాను సా రంగా వ్యవ హరిస్తున్నారన్నారు. రాజకీయ నాయ కుల మద్ధతు కూడా వారికే ఉండడం వలన తీరప్రాంత ప్రజలు ఎంతో అవస్థలు పడుతున్నా రన్నారు. చిన్న పనికి కూడా పెద్ద మొత్తంలో నగదు చెల్లించలేక పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు .మండలంలోని కొంతమంది నాయకులు పెన్నానదితీర ప్రాంత భూమిని తమ సొంత పొలం లాగా బయటి వ్యక్తులకు లీజుకు ఇచ్చి లక్షల రూపాయలు దండుకొని తింటున్నా ఏ అధికారి



స్పందించడం లేదన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ నిరాహారదీక్షలో ఉన్న వారికి సంఘీభావం పలికారు. న్యాయం జరిగే వరకు పోరాడాలని బిజెపి తమ మద్ధతు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తెల్లబాటి వెంకటరామానాయుడు, బాజాపా నేతలు కుంకు బాలయ్య, బత్తల కృష్ణ య్య, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు

**చేజర్ల,అక్టోబర్26,ప్రభాతవార్త:** మండలంలోని పెన్నా నది తీరప్రాంతాల్లో ఉన్న భూములను ఆక్ర మిస్తే చర్యలు తప్పవని చేజర్ల తహసిల్దార్ బొమ్మి శెట్టి శివకృష్ణ య్య పేర్కొన్నారు. తూర్పుకంభం పాడు, పెళ్ళేరు, పుల్లనీళ్ళపల్లి, మాముడూరు గ్రామాల్లో ఉన్న పెన్నాతీర ప్రాంతంలోని భూ ము లను ఆక్రమించుకోవడం నేరమ న్నారు. పెన్నాతీర ప్రాంతంలోని భూములను నాయ కులు ఆక్రమిం చుకోవడం , ప్రవేటు వ్యక్తులకు లీజుకు ఇస్తున్నా రన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే ఆక్రమణలను వదిలివేయాలని లేని పక్షంలో బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామ న్నారు. బుధవారం పెన్నాతీర ప్రాంతాల్లో ప్రభుత్వ భూమిని ఆక్రమించవద్దన్న బోర్డును ఏర్పాటు చేశారు.



# టి.డి.పి లీగల్‌సెల్ రాష్ట్రనేత పోట్లూరికి ఘనసత్కారం

**కావలి,అక్టోబర్26,ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షుడు పోట్లూరు.శ్రీనివాసుల్ని టి.డి.పి నేతలు ఘనంగా సత్కరించారు.కావలి టి.డి.పి కార్యలయంలో బుధవారం టి.డి.పి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి.సుబ్బానాయుడు ఆద్వర్యంలో పోట్లూరు.శ్రీనివాసులుకి ఘనసత్కారం లభించింది మరెన్నో పదవులు అధిరోహించి పార్టీ అభివృద్దికి పాటుపడాలని మాలేపాటి కోరారు.ఈసత్కార కార్యక్రమంలో టి.డి.పి నేతలు పాల్లొన్నారు.



# మినుమపంటపైఅప్రమత్తం

**వలేటివారిపాలెం అక్టోబరు 26, ప్రభాతవార్త** మండలంలోని రామచంద్రాపురం, అంకభూపాలపురం గ్రామాల్లో సాగవుతున్న మినుమ పంటను బుధవారం స్ధానిక వ్యవసాయాధికారి హేమంత్ భరత్ కుమార్ పరిశీలించారు. ఇటీవల వర్షాలకు మినుముపంటపై చీడపీడలు ఆశించడంతో రైతులు ఆవేదన చెందుతు న్నారు. ఈ నేపద్యంలో ఆయన పంటపొలాలను పరిశీలించి రైతులుకుభరోసాకల్పించారు. చీడపీడల నివా రణకు చేపట్టాల్సిన మెళుకవలును వివరించారు.సకాలంలో పిచికారీ చేయాల్సిన పురుగమందుల వివరాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంతో వ్యవసాయసహాయకులు నాగరాజు, రైతులు పల్లాల వెంకటేశ్వరురెడడ్డి సిరిగిరి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అధికారులకో దండం..పేదలకు సాయం చేయండి

**కలిగిరి,అక్టోబర్26,ప్రభాతవార్త;** పేదప్రజలకు సహా యపడడంలో అధికారులు ముందుండాలని మీకు దండం పెట్టిచెబుతున్నా పేదలను పనిచేయండంటూ అదికారులను ఎంఎల్ఏ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బుదవారం గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమంలో బాగంగా కలిగిరి మండలంలోని పెద్దకొం డూరు సచివాలయంపరిదిలో యంఎల్ఏ పర్యటించారు. ఈక్రమంలో పెద్దపాడు యస్టీకాలనీ, బిసి కాలనీ, అట్ల అగ్రహారంలలో మేకపాటి గడపగ డపకు కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో పెద్ద పాడు యస్టీకాలనీలో పర్యటించిన మేకపాటి అక్కడి ప్రజల స్తితి గతులు, వారి దిన చర్యలు,వారికి ప్రభు త్వ పథకాలు అందుతు న్నాయా అనేవిషయాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈసందర్బంగా తమ కాలనీకి వచ్చిన యంఎల్‌తో యస్టీలు తమ సమస్యలు చెప్పుకున్నారు. స్మశానవాటికకు దారి లేదని అక్కడ కనీసం నీటిసౌకర్యం కూడా లేదని ఆ సమస్యను తీర్చాలన్నారు. కొంతమందికి పక్కా గృ హాలు ఉన్నా మరికొందరికి ఇళ్లులేవని శాసన సభ్యు ని దృష్టికి తెచ్చారు. బిసికాలనీలో కొందరికి సా మా జిక పించన్‌రావడంలేదని యంఎల్ఏ దృష్టికి త ెచ్చారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూజగ న్నన్న ప్రభుత్వంలో ప్రతి పథకం అర్హులైన లబ్దిదా రులకు అందవలసిందేనన్నారు. దీనికి కులమతాలు, ఆపార్టీ,ఈపార్టీ తేడా లేదన్నారు. ఈవిషయంలో అ ధికా రులు చొరవ చూపాలన్నారు. యస్టీకాలనీలోని సమస్యలను సచివాలయ నిదులద్వారా అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. యస్టీకాలనీలో దే వాలయం కావాలని అక్కడికాలనీవాసులు కోరడంతో సభందిత తిరుమల తిరుపతి దేవస్తానం అధికారుల



తో మాట్లాడారు. మీసమస్య తీరుతుందని ఈసం ద ర్భంగా ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఉదయ గిరి వైసిపి పార్టీ ప్రదాన కార్యదర్సి శాంత కుమారి,కలిగిరి జడ్పీటీసి పా లూరి మాల్యాద్రిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి,బొల్లినేని వెంకట సత్యన్నారాయణ అదికా రులు ,కార్యకర్తలు, సచివాలయ శిబ్బంది ,వాలెంటీర్లు పాల్గొన్నారు.

# ఎం.ఎల్‌సి ఎన్నికల్లో టి.డి.పి సత్తా చాటిచెప్పాలి



**కావలి,అక్టోబర్26,ప్రభాతవార్త:** ఎమ్.ఎల్.సి ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ సత్తా చాటిచెప్పేలా సమిష్టిగా కృషిచేయాలని తెలుగుదేశంపార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి.సుబ్బానాయుడు పిలుపునిచ్చా డు.కావలి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో బుధవారం ఐదవక్లస్లర్ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రానున్న అసెంబ్లి ఎన్నికలకుకూడా అందరూ సిద్దంగా వేండాలన్నారు.ప్రతి కార్యాకర్త ప్రతినిత్యం గంటపాటు పార్టీ అభివృద్ధికి పనిచేస్తే టి.డి.పి గెలుపు ఎంతో సులభతరమన్నారు.పట్టభద్రుల ఎన్నికలకు ఓటరునమోదు ప్రక్రియకు పూర్తిస్తాయిలో చేపట్టాలన్నా రు.నా యకులు,కార్యకర్తలు ఇక ఏమాత్రం అలసత్వం చూపించొద్దన్నారు.తెలుగుదేశంపార్టీ తిరిగి అధికారం చేపట్టే లా నారా.చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గద్దినెక్కేలా ప్రతి వక్కరం పాటుపడాలన్నారు .ఈసమావేశంలో ఐదవక్లస్లర్ ఇన్‌చార్జ్ గుత్తికొండ.కిషోర్‌బాబు,టి.డి.పి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూ రి.శ్రీనివాసులు,ఐ.టి.డి.పి రాష్ట్ర కార్యదర్శి కంచర్ల రఘుబాబు,క్లస్లర్ ఇన్‌చార్జ్‌లు మంచాల ప్రసాద్,తట వర్తి.వాసు,షేక్.రఫి,వేటూరి.శివ,బూత్‌కన్వీనర్లు కూరపాటి.శ్రీనివాసులు,తోట.కళ్యా ణ్‌రావు,మ క్కున.హరి బా బు,పులివర్తి.రవీంద్ర,గొర్రిపాటి.బ్రహ్మయ్య,గొట్టిపాటి.విష్ణు,మల్లికార్జున,భాస్కర్‌రావు పాల్గొన్నారు.

# అమరావతే నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని



**ఉదయగిరి అక్టోబర్ 26 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అమరావతి రాజధానిని పూర్తి చేసి రాజధానిగా కొనసాగిసా ్తమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పొన్నుబోయిన చెంచలబాబుయాదవ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతు రాష్ట్రం సమగ్ర అభివృద్ధి జరగాలంటే మూడు రాజధానుల కోసం తాము రాజీనామాలు చేయడానికి సిద్ధమని వైఎస్ఆర్‌సిపి మంత్రు లు శాసనసభ్యులు ప్రకటించడం విడ్డూరంగా ఉందని అ న్నారు. మూడు రాజధానుల కోసం కట్టుబడి ఉంటే రాజీనా మాలు చేసి ప్రజల మద్యకు రావాలని ఆయన సవాల్ విసి రారు. విశాఖ పట్టణంలో రాజధాని కడతాం,కర్నూలులో హైకోర్టు నేర్మిస్తామంటు ఆంధ్రరాష్ట్ర ప్రజలను మభ్యపెడు తు దోపిడిలు చేస్తున్నారు తప్ప రాష్ట్ర అభివృద్దిని పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలకు తెలుసునని తెలి పారు.వచ్చే ఎన్నికలలో ప్రజల ముందుకు వచ్చే ముందు ప్రజలకు మౌళిక వసతులు కల్పించి అనంతరమే మిగితాభివృద్ది గురించి మాట్లాడాలని రాష్ట్రంలో త్రాగు,సాగునీరు,విద్యా ఉద్యోగం రహదారులు ఏమి లేకుం డా రాజధానుల పాటపాడుతు కాలం గడిపిన ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని అన్నా రు.ఈకా ర్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు ఉడతాసుమన్, అంబటి మస్తాన్, మండల కన్వీనర్ బయ్యన్న తదితరులున్నారు.

# హరిబాబును అభినందించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరురూరల్, అక్టోబరు26 ప్రభాతవార్త** రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలను బుధవారం వైకాపా రూరల్ కార్యాలయంలో ఎఎంసి ఛైర్మన్‌గా నియమితులైన కొత్తూరు మాజీ సర్పంచ్ కూకటి హరిబాబుయాదవ్‌ను అభినందించారు. నియామక ఉత్తర్వులు విడుదలయి న అనంతరం హరిబాబు ఎమ్మెల్యే కోటంరెడ్డి సోదరులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వారికి కృత జ్ఞతలు తెలిపారు. వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డిని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యా దపూర్వకంగా కలిశారు. హరిబాబును మంత్రి కాకాణి అభినందించారు. అనంతరం వైకాపా జిల్లా పార్టీ అద్యక్షులు, రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని ఎమ్మెల్యే కోటంరెడ్డి సోదరులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, బాధ్యతాయుతంగా పనిచేసి మార్కెటింగ్ కమిటికీ మంచిపేరు తీసుకురావాలని సూచించారు. వైకాపా సీనియర్ నాయకులు కోడూరు కమలాకరరెడ్డి, మిద్దె మురళీకృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లపాటి కాంస్యవిగ్రహావిష్కరణ



**అల్లూరు, అక్టోబర్26,ప్రభాతవార్త:** రామకృష్ణా విద్యాసంస్తల అధినేత ప్రముఖపారిశ్రామి కవేత్త అల్లూరు వాస్త వ్యుడు స్వర్గీయ అల్లంపాటి.విజయభాస్కర్‌రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణలో బుధవారం అల్లంపాటి. లోకే ష్‌రెడ్డి,మాజీ రాజ్యసభసభ్యులు పర్వతరెడ్డి.ప్రభాకర్‌రెడ్డి,కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మన్నెమాల.సుకుమార్‌రెడ్డి,సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి,కాటంరెడ్డి.విష్ణువర్ధన్‌రెడ్డి,బీదా.రవిచంద్ర,విజయవర్ధ నరెడ్డి స్నేహితులు సన్నిహితులు,అల్లూరు వాస్తవ్యుల సమక్షంలో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి సమావేశంలో విజయభాస్కర్‌రెడ్డి జ్ఞాపకాలను ప్రముఖులు స్మరించుకున్నారు.

# మంత్రి బొత్సను కలిసిన కృష్ణచైతన్య విద్యాసంస్దల డైరెక్టర్లు



**నెల్లూరు,అక్టొబరు26 ప్రభాతవార్త=విద్య** బుధవారం విజయవాడలో రాష్ట్ర విద్యా శాఖమంత్రి బొత్స సత్య నారాయణను, ఏపి స్టేట్‌కౌన్సిలల్ ఆఫ్ హయ్యర్‌ఎడ్యు కేషన్ చైర్మన్ హేమచంద్రారెడ్డిలను వైకాపా తూ ర్పురాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్ధి,కృష్ణచైతన్య విద్యాసంస్ధల డైరెక్ట రి పి.చంద్రశేఖర్‌రెడ్డి, విద్యాసంస్ధల మ రో డైరెక్టర్ అయిన్ ఆర్.కృష్ణారెడ్డిల కల సి మర్యాధపూర్వకంగా బేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, జిల్లా లో ప్రయివేట్ విద్యాసంస్ధలు ఎదుర్కొంటున్న సమస్యలను తాము మంత్రి దృష్టికితీసుకురావటం జరిగిందన్నారు.త్వరలోనే సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచే స్తామని మంత్రి బొత్స హామీఇచ్చారని వారు పేర్కొన్నారు.